జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం



# భద్రేశ్వరునికే శఠగోపమా! మన్నించయ్యా దేవా?



- ప్రజలకు మీ సమాచారం కూడా కరువాయేనా?
- బ్రహ్మోత్సవాల టెండర్ల సమాచారం ఇవ్వని వైనం?
- రద్దయినట్లు మాత్రం సమాచారం అంతర్యం ఏమి?
- లోగుట్టు ఆ భద్రేశ్వరునికే తెలియాలి!

తాండూరు జనవాహిణి (ఏప్రిల్ 01) :- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఎంతో మహిమగల దేవాలయంగా ప్రసిద్ధిగాంచి పేరొందిన తాండూరులోని శ్రీ భావిగి భద్వేశ్వర దేవాలయంలో త్వరలో ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల కనీస సమాచారం ఇవ్వకుండానే టెండర్లు పిలవడంలో ఎన్నో అనుమానాలకు తావిస్తుందని పేర్కొనవచ్చు. వివరాల్లోకి వెళితే శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల టెండర్లలో ప్రత్యేకించి లక్షల రూపాయలు వచ్చే రంగులరాట్నం టెండర్ విషయంలో అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సోమవారం టెండర్లను ఆహ్వానించారు. ఇందులో ముఖ్యంగా కొందరు దళారులు సిండికేట్ గా మారి దేవాలయ ఖజానాకు గండి కొట్టేందుకు తక్కువ మొత్తంలో టెండర్లు వేసినట్లు సమాచారం. ఈ విషయం కాస్త బయటకి(మీడియా)రావడంతో తక్కువ ధరకు టెండర్ ఇవ్వడం కుదరదని టెండర్లను రద్దు చేస్తున్నట్లు మీడియా ముందు ప్రకటించడం గమనార్హం. మళ్లీ టెండర్ల ప్రక్రియ ఎప్పుడూ అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా మరో తేదీని త్వరలో ప్రకటిస్తామని దేవాదాయ శాఖ ఈవో శంకర్ గౌడ్ పేర్కొనడం కోసమెరుపు.ఎన్నో సంవత్సరాలుగా ఎంతో





సేవలు చేస్తున్న తాండూరు ప్రాంత ప్రజలు ముఖ్యంగా( వీరశైవ సమాజం) అన్ని కార్యాలు ముందుండి సేవలు చేస్తున్నా కనీసం వారికి కూడా సమాచారం ఇవ్వకుండా లోలోపల టెండర్లను పిలవడంలో అంతర్యం ఏమిటో సాక్షాత్తు ఆ భద్రేశ్వరుడికే తెలియాలి.టెండర్ల విషయం అటు ఉంచితే గత మూడు రోజుల క్రిందట లెక్కించిన భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయ హుండీ ఆదాయాల లెక్కలు (దేవాలయ దుకాణ సముదాయం) కూడా తెలుపకపోవడంలో మతలబు ఏమిటి? అంటూ పలువురు భక్తులు- ప్రజలు పేర్కొంటున్నారు.

# ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియని దౌర్భాగ్యస్థితిలో కాంగ్రెస్ పార్టీ




- కోడిగుడ్ల నుండి దొనా వరకు అన్ని స్కాంలే
- నేటికీ గ్రామాల్లో ఎంపీ ఎవరో కూడ తెలియని వైనం
- ఓటమి తప్పదనే అధికార పార్టీ వెంతకు వేరిన రంజిత్ రెడ్డి
- ఎంపీ రంజిత్ పై కొండా ఫైర్

తాండూరు జనవాహిణి (ఏప్రిల్ 01) :- దేశ ప్రధాని ఎవరో కూడా నిర్ణయించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని చేవెళ్ల బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.మరోసారి దేశ ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో నరేంద్ర మోడీకి పోటీయే లేదన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా తాండురు నియోజకవర్గంలోని యాలాల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన





పర్యటించారు. యాలాల్ మండలం కేంద్రంతో పాటు రాస్నం, పగిడ్యాల బాగాయి పల్లి క్రాస్ రోడ్, రాఘువాపూర్, కొకట్, లక్ష్మి నారాయణ పూర్, అగ్గనూరు తదితర గ్రామాల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీకి పోటీయే లేదన్నారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో మోడీ నాయకత్వంలోని బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించి మరోసారి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా మరోసారి మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. దేశంలోని నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి పథంలో నడిపించడానికి నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కరోనా సమయంలో కోట్లాది మంది భారతీయులకు ఉచితంగా వ్యాక్సిన్ అందించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. దేశంలో విద్యా,వైద్యం కోసం బిజెపి పాలిత రాష్ట్రాలు పెద్ద మొత్తంలో నిధులను కేటాయిస్తున్నాయని.. కానీ గతంలో పాలించిన బిఆర్ఎస్ తెలంగాణలో విద్యా వైద్యాన్ని నిర్లక్ష్యం చేసిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను తన గొప్పలుగా చెప్పుకుంటూ కెసిఆర్ పాలించారని ఆయన విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి కొత్త ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించడం ద్వారా మోడీ ప్రభుత్వం ఏర్పాటుకు జీవితం అందించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి తోపాటు సీనియర్ నాయకులు రమేష్, యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అంతారం లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్, రజనీకాంత్, యలల మండల గ్రామస్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# తాండూరు గోశాల సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పట్లోళ్ల బాల్ రెడ్డి






తాండూరు జనవాహిణి (ఏప్రిల్ 01) :- తాండూరు గోశాల సేవా సమితి నూతన అధ్యక్షులుగా పట్లోళ్ల బాల్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ గోశాల అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. వేసవికాలం సందర్భంగా గోవులకు పచ్చగడ్డి దాన అవసరం ఉందని ఎవరైనా అందించి గోశాలకు సేవ చేయాలని సూచించారు. మార్చి ఆరో తేదీన తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. అందరి సహాయ సహకారాలతో గోశాలను అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నూతన కార్యవర్గాన్ని రెండు మూడు రోజుల్లో ప్రకటిస్తామని బాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల సేవా సమితి ప్రధాన కార్యదర్శి కోట్రీక కిరణ్ కుమార్, కోశాధికారి మన్మోహన్ సార్డా, శెట్టి రమేష్, బి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ను కాపాడుకుందాం



జనవహిని న్యూస్ (ప్రతినిధి)ఏప్రిల్01 :- అమరరాజ పరిశ్రమ పనులను నిబంధనలు లేకుండా ప్రజా అభిప్రాయలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నారని వెంటనే నిలిపివేయాలని డిజిపి కీ పిర్యాదు చేసినా ఏఐసీసీ సభ్యులు బక్క జడ్సన్,అమరారజ బ్యాటరీ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు ఎం.తిరుపతి రెడ్డి,తోకల కృష్ణయ్య, నాగరాజ్, శ్రీనివాస్ రెడ్డి, అమరేందర్, వకేష్,మహబూబ్ నగర్ అభివృద్ధి ఫోరం ఛైర్మెన్ మున్నూరు రవి తదితరులు పాల్గొన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా, దివిటీపల్లి గ్రామం, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ 4వ వార్డు ఎదిరా మరియు దివిటీపల్లి గ్రామంలో మంజూరు చేసిన ప్రమాదకర లిథియం పరిశ్రమ యూనిట్‌పై ఇప్పటికే రాష్ట్ర గవర్నర్కి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , నేషనల్ గ్రీన్ ట్రీబ్యూన్యల్ మరియు ఆదివాసీ ట్రిబ్యునల్ డెవలప్‌మెంట్ బోర్డు.ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.ప్రజల సందేహాలను నివృత్తి చేయడానికి క్రింది ఏజెన్సీల నుండి నివేదిక అవసరం దీని ప్రజాలకు తెలియజేసి ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి పిర్యాధు చేయడం జరిగింది.

ఏజెన్సీల నుండి కొరుతున్న దిగువ నివేదికలు: 1. పబ్లిక్ రిపోర్ట్‌తో స్థాపించబడే ఫ్యాక్టరీకి ఎన్జీటీ నుండి క్లియరెన్స్.
2. పరిశ్రమ యొక్క బ్లూ ప్రింట్, దాని తయారీ ఉత్పత్తులు మరియు భద్రతా చర్యలు.
3. ఫ్యాక్టరీ నుండి ప్రమాదకర వ్యర్థాలను కలుషితం చేయడం మరియు తగిన భద్రతా చర్యలు.
4. ఏపీలోని చిత్తూరు జిల్లాలో ఉన్న ప్రధాన కార్యాలయంలో అదే ఫ్యాక్టరీని ఎందుకు అనుమతించరు.
5. భోపాల్ గ్యాస్ దుర్ఘటన మరియు విశాఖపట్నం గ్యాస్ లీకేజీ దృశ్యాలు వంటి విపత్తులను ఈ ఫ్యాక్టరీ ఎల
6. ఎదుర్కొంటుంది.
పై చర్యలను ఉల్లంఘిస్తూ పనులు కొనసాగుతున్నాయి మరియు అందువల్ల కార్యకలాపాలను వెంటనే ఆపండి.



To:
The Director general of Police
Headquarters State Telangana ,
Hyderabad.

01 April 2024

Sir,

I have submitted a grievance to Hon. Governor, PCB, NGT and Advasi Tribunal Development board on the Hazardous lithium Industry unit sanctioned at Mahabubnagar muncipality 4th ward Yedira and Devitipally Village,Mahabubnagar District.

In spite of my complaint and various local citizens the works being continued in violation of the above acts and hence stop the activities at once.

A report from following agencies is needed to clear public doubts

1. Clearance from NGT for the factory to be established with public report.
2. A blue print of Industry, its manufacturing products and safety measures.
3. Contamination of hazardous waste from factory and suitable safety measures
4. Why the same factory is not allowed at its headquarters in Chittore District of AP.
5. How this factory will cope up with catastrophes like Bhopal gas tragedy and Visakhapatnam gas leakage scenario's.

I hope you realize the gravity of situation and stop all work immediately and hold public hearing.

Yours Sincerely

Mr. Bakka Judson AICC Member,
Former Chairman, AP Vikalangula Corporation Flat No.207,
Kancharla Towers Golconda Towers,
Musheerabad Hyderabad 500 020
Email: judsonbakka.inc@gmail.com Mobile: 9866323813

Amara Raja Batteri Parishrama Vythireka Porata Samithi
(Yedira,Divitipally,ambatipally,Siddayapally)

Mahabubnagar Development Forum